# క్రొత్త నిబంధన -
# నూతనమైన శ్రేష్ఠమైన మార్గం

ఈయనయైతే ఇప్పుడు మరియెక్కువైన వాగ్దానములను బట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు గనుక మరి శ్రేష్ఠమైన సేవకత్వము పొందియున్నాడు. ఏలయనగా ఆ మొదటి నిబంధన లోపము లేనిదైతే రెండవదానికి అవకాశముండనేరదు (హెబ్రీ. 8:6, 7).

క్రొత్త నిబంధన కేవలం పాత నిబంధన యొక్క మాటల మార్పిడి మాత్రమే అయ్యుంటే, దేవుడు దానిని ఎందుకు యివ్వాలి? అది మొదటి దానివంటిదే అయితే, అది అనవసరమై ఉండేదే. పాత నిబంధన దాని పనిని నెరవేర్చింది, గనుక దేవుడు నూతనమైనదియు, వ్యత్యాసమైనదియునైన నిబంధనను తెచ్చాడు.

దాని నియమావళి, చట్టం, వగైరాలతో పాటు, పాత నిబంధన నూతన నిబంధనతో కొన్ని పోలికలు కలిగియున్నా, ఉద్దేశం, మార్గము అనేవాటి విషయంలో ఎంతో వ్యత్యాసంగా ఉంటుంది - అత్యధికంగా విదితమయ్యేది - పాపక్షమాపణ కొరకు కోరబడేది.[1] వీటితోపాటు, ఈ నిబంధనల మధ్య చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్ని పోలికలు, సాదృశ్యాలు అనేవాటితో పోల్చవచ్చు (143-145 పేజీల్లోని చార్టు చూడు).

### "ధర్మశాస్త్రము" మరియు "నిబంధన" అనే పదాలు

క్రొత్త నిబంధనలో "ధర్మశాస్త్రము" అనే పదం మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలు జనాంగానికి యిచ్చిన అన్నీ లేక ఏదేని ఆజ్ఞలను సూచించడానికి ఉపయోగించబడింది. నిబంధనకు సంబంధించిన ప్రతిదీ - కేవలం పది ఆజ్ఞలే కాదు, "కట్టడలు," "న్యాయవిధులు," "ఆజ్ఞలు," "అధికార శాసనములు," "ధర్మసూత్రాలు" మరియు "శాసనములు" వగైరాలు అందులో చేర్చబడ్డాయి.

మత్తయి 5:17లో ప్రభువైన యేసు కొండ మీద ప్రసంగంలో, ధర్మశాస్త్రాన్ని గూర్చి మాట్లాడాడు. అటుపిమ్మట ఆయన పది ఆజ్ఞలలో రెండింటిని కోట్ చేశాడు: "వ్యభిచరింప కూడదు" మరియు, "నరహత్య చేయకూడదు" అని (మత్తయి 5:21, 27). "పరిత్యాగ పత్రిక" "అప్రమాణములు," "ప్రమాణాల" నెరవేర్పులు, "కంటికి కన్ను, పంటికి పల్లు," "నీ పొరుగువారిని ప్రేమించుట" అనేవాటిని కూడా ఆయన ప్రస్తావించాడు (మత్తయి 5:31, 33, 38, 43). ధర్మశాస్త్రములో ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ, "... నీ దేవుడైన **ప్రభువును** ప్రేమింపవలెననునదియే" (మత్తయి 22:37, 38), అది పది

ఆజ్ఞలలోనిదే. "యాజకులు విశ్రాంతి దినమును ఉల్లంఘించియు నిర్దోషులై యున్నారని" ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్లు ప్రభువు తెలియజేశాడు (మత్తయి 12:5), సబ్బాతు దినాన జంతు బలులను అర్పించడాన్ని గూర్చిన సమాచారమైయుంటుంది (సంఖ్యా. 28:9, 10). ("ఆశింపవద్దు" రోమా 7:7) అని పౌలు "ధర్మశాస్త్రాన్ని" కోట్ చేసినప్పుడు, అతడు పది ఆజ్ఞలను సూచించాడు. ప్రేమ "ధర్మశాస్త్రాన్ని" నెరవేర్చుతున్నట్లు అతడు వ్రాస్తూ, పది ఆజ్ఞలలో నాల్గింటిని కోట్ చేసి (రోమా 13:8, 9) ధర్మశాస్త్రమంటే తన భావమేమో సూచించాడు. "ధర్మశాస్త్రము" అని యాకోబు ఉపయోగించినప్పుడు పది ఆజ్ఞలను అతడు అందులో చేర్చాడు (యాకోబు 2:10, 11). అటు ప్రభువైన యేసుగాని, మిగిలిన దైవప్రేరేపితులగు లేఖకులు గాని, పాత నిబంధనలోని ఏ ఆజ్ఞలైన ధర్మశాస్త్రంలోని భాగంగా భావించారు.

రెండు నిబంధనలలో దేనియందైనా, "మోషే ధర్మశాస్త్రానికిని," "యెహోవా ధర్మశాస్త్రానికిని" ఏ వ్యత్యాసాన్ని సూచించలేదు. ఈ పదాలు పర్యాయ పదాలుగానే వాడబడ్డాయి (లూకా 2:22–24). ధర్మశాస్త్రము దేవుని ధర్మశాస్త్రంగా భావించబడింది. ఎందుకంటే అది దేవునినుండి కలిగిందే గాని మోషేనుండి వచ్చింది కాదు. "మోషే ధర్మశాస్త్ర గ్రంథమందు" ఏమి వ్రాయబడిందో, అదే "యెహోవా ఆజ్ఞయైయుంది." "మోషే వ్రాసి యిచ్చిన ధర్మశాస్త్రమందు యెహోవా యిచ్చిన ఆజ్ఞనుబట్టి" అని ఉంది (2 రాజులు 14:6). అందువలననే దావీదు సొలొమోనుతో యిలా అనగలిగాడు: "... మోషే ధర్మశాస్త్రములో వ్రాయబడియున్న దేవుని కట్టడలను ఆయన నియమించిన ధర్మమంతటిని ఆయన న్యాయవిధులను శాసనములను గైకొనుము" (1 రాజులు 2:3; 2 దినవృ. 33:8ని కూడా చూడు). ఈ కట్టడలు, "మోషే ద్వారా యెహోవా దయచేసిన ధర్మశాస్త్రము గల గ్రంథము"నందు ఉన్నాయి (2 దినవృ. 34:14). "ధర్మశాస్త్రముగల ఆ గ్రంథము" (2 రాజులు 22:11)ను "నిబంధన గ్రంథము" అని కూడా అన్నారు (2 రాజులు 23:2).

"ఈ ఎజ్రా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అనుగ్రహించిన మోషే యొక్క ధర్మశాస్త్రమందు ప్రవీణతగల శాస్త్రి" (ఎజ్రా 7:6). "యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన మోషే ధర్మశాస్త్ర గ్రంథమును తెమ్మని ఎజ్రా అను శాస్త్రితో చెప్పగా," "ఎజ్రా దేవుని ధర్మశాస్త్ర గ్రంథమును చదివి వినిపించుచు వచ్చెను" అని తరువాత చెప్పబడింది (నెహెమ్యా 8:1, 8; 14, 18; 10:29, 34 వచనాలను కూడా చూడు). ఈ లేఖన భాగాల్లో ఉన్నట్లు, మోషే ధర్మశాస్త్రమన్నా, దేవుని ధర్మశాస్త్రమన్నా ఒక్కటే.

క్రొత్త నిబంధన, "మొదటి" లేక "పాత" నిబంధనను సూచించినప్పుడు, అందులో పది ఆజ్ఞలు ఎల్లప్పుడు చేర్చబడినవిగానే ఉంటాయి. "మోషే ధర్మశాస్త్ర గ్రంథము," "దేవుని ధర్మశాస్త్ర గ్రంథము," మరియు "నిబంధన గ్రంథము" అనేవి మూడు గ్రంథాలు కావు. అలాగే "మోషే ధర్మశాస్త్రము" మరియు "దేవుని ధర్మశాస్త్రము" అనేవి రెండు ధర్మశాస్త్రాలు కావు. దేవుడు మోషేకు ఆజ్ఞాపించిన యావత్తు, పది ఆజ్ఞలు మరియు మిగిలిన "ధర్మశాస్త్రమంతా" ఆయన మోషే ద్వారా యిచ్చిన ధర్మశాస్త్రమైయుంది. ఇది నిజమై ఉండగా పాత, క్రొత్త నిబంధనల మధ్య ఉన్న పోలికలను చూద్దాం. "నిబంధన" అనే

పదం ఉపయోగించక పోయినా పోల్చి చూడవచ్చు.

నిబంధనలను పోల్చినప్పుడు, ఒక్కొక్కదాని ప్రత్యేకమైన స్వభావం విదితమౌతాయి. మొదటి నిబంధనయైతే మోషే మధ్యస్థంచేత దేవునికి జాతీయ రాజ్యమైన ఇశ్రాయేలీయులకు మధ్య జరిగించబడింది. దానిక్రింద, ఎవరైతే నిబంధనకు విధేయులై సున్నతిచే ముద్రీకరింపబడినవారు దీవింపబడతారు. రెండవ నిబంధన, యేసు ద్వారా మధ్యస్థం చేయబడింది. ఈ నిబంధననుండి మేలులు పొందుటకు, మనము దేవుని మూలంగా జన్మించాలి, పరిశుద్ధాత్మనిచే ముద్రించబడాలి, మరియు నూతన జీవితము జీవించాలి.

## రెండు నిబంధనల యొక్క పోలిక

| పాత నిబంధన | క్రొత్త నిబంధన |
|---|---|
| 1. దేవుడు మొదటి నిబంధన చేశాడు (ద్వితీయో. 5:2). | 1. క్రొత్త నిబంధన కూడా దేవుడే చేశాడు (యిర్మీయా 31:31ఎ) |
| 2. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచినప్పుడు చేయబడింది: "ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశములోనుండి వచ్చునప్పుడు యెహోవా వారితో నిబంధన చేయగా ..." (1 రాజులు 8:9బి). | 2. ప్రభువైన యేసు సిలువపై మృతి పొందిన తరువాత అమలులోనికి వచ్చింది. "మరణ శాసనమెక్కడ ఉండునో అక్కడ మరణ శాసనము వ్రాసిన వాని మరణము అవశ్యము. ఆ శాసనము వ్రాసినవాడు మరణము పొందితేనే అది చెల్లును" (హెబ్రీ. 9:16, 17ఎ). |
| 3. మోషే దీనికి మధ్యవర్తి (ద్వితీయో. 5:5ఎ) | 3. ప్రభువైన యేసు దీనికి మధ్యవర్తి (హెబ్రీ. 12:22, 24ఎ) |
| 4. మొదటి నిబంధన జంతువుల రక్తముచే ప్రతిష్ఠింపబడింది. "అప్పుడు మోషే రక్తమును తీసికొని ప్రజలమీద ప్రోక్షించి ... యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని చెప్పెను" (నిర్గమ. 24:8). | 4. రెండవది క్రీస్తు రక్తంచే ప్రతిష్ఠింపబడింది. "ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి వారికిచ్చి – దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము" (మత్తయి 26:27, 28ఎ). |
| 5. మొదటిది ఇశ్రాయేలీయులతో చేయబడింది (1 రాజులు 8:9). | 5. రెండవది మనుష్యులందరికి ఉద్దేశింప బడింది (మార్కు |

| | |
|---|---|
| | 16:15). |
| 6. ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్ర విధులను గైకొనాలి. "మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను, అనగా పది ఆజ్ఞలను మీకు తెలియజేసి ..." (ద్వితీయో. 4:13, 14). | 6. జనులందరు ప్రభువైన యేసు ఆజ్ఞాపించిన వాటిని గైకొనాలి. సమస్త జనులను శిష్యులుగా చేసి, "నేను మీకు ఆజ్ఞాపించిన వన్నియు గైకొనవలెనని వారికి బోధించాలి" (మత్తయి 28:19, 20ఎ). |
| 7. దీర్ఘాయువు, ఇశ్రాయేలు దేశంలో ఐశ్వర్యం విధేయులకు దీవెనలుగా ఉంటాయి. " 'మీరు స్వాధీనపరచు కొనబోవు దేశములో మీరు జీవించుచు మేలుకలిగి దీర్ఘాయుష్మంతులగునట్లు మీ దేవుడైన యెహోవా మీకు ఆజ్ఞాపించిన మార్గములన్నిటిలో నడుచుకొనవలెను' " (ద్వితీయో. 5:33). | 7. ఈ జీవితంలో దేవుని భద్రత, పరలోకంలో నిత్య జీవము విధేయతకు దీవెనలుగా యివ్వబడతాయి. "... అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను" (1 పేతురు 1:3, 4). |
| 8. తాత్కాలికమైన బాధలు, కడకు దేశ బహిష్కరణ అనేవి అవిధేయతకు కలిగే శిక్ష. వారు చెరకు అప్పగింపబడతారు. ఆయనకు లోబడక నిబంధనను భంగం చేస్తే, వారిని కఠినంగా శిక్షిస్తానని దేవుడు తెలిపాడు (లేవీయ. 26:14–33). వారు మార్చుకొనక పోతే, ఇశ్రాయేలీయులు ఆయా దేశాలలో చెదరగొట్ట బడతారని ఆయన చెప్పాడు (లేవీయ. 26:33). | 8. అవిధేయతకు శిక్ష, నరకంలో నిత్యము బాధింపబడడమే. " 'వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును; ... రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు' " (ప్రకటన 14:11). " 'వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు' " (మత్తయి 25:46బి). |
| 9. ఇందులో చేర్చబడిన వారు ఇశ్రాయేలీయులే (1 రాజులు 8:9). తన పేరు ఇశ్రాయేలుగా మార్చబడిన యాకోబు | 9. ఇందులో చేర్చబడినవారు దేవుని కుమారులు. "మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ |

సంతతివారే వీరు (ఆది. 32:28ఎ).

మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము" (రోమా 8:16బి, 17).

10. భౌతికమైన జన్మనుబట్టి వారు పిల్లలైయుంటారు. "దేహ సంబంధులైన నా సహోదరులు … వీరు ఇశ్రాయేలీయులు" అని పౌలు వారిని గూర్చి ప్రస్తావించాడు (రోమా 9:3బి, 4ఎ).

10. ఆత్మ సంబంధమైన జన్మను బట్టి పిల్లలు. అంటే, "శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలుకారుగాని, వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు" (రోమా 9:8). రక్తమువలననైనను మనుషేచ్ఛవలన నైనను పుట్టినవారు కారు (యోహాను 1:13; గలతీ. 3:26, 27 కూడా చూడు).

11. కుమారత్వానికి సున్నతి నిలిచి యుంది. "మీరు మీ గోప్యాంగచర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును" (ఆది. 17:11).

11. "పరిశుద్ధాత్మ అనువరము ముద్రగా నిలిచియుంటుంది. … వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి" ఆ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరవుగా ఉన్నాడు (ఎఫెసీ. 1:13బి, 14ఎ; గలతీ. 4:6 చూడు). "ఆయన మనకు ముద్రవేసి, ఆత్మ అను సంచకరువును మన హృదయ ములలోనికి పంపాడు" (2 కొరింథీ. 1:21, 22).

12. మొదటిది మరణ కారణమైనది, శిక్షావిధికి సంబంధించినది. "మరణ కారణమగు పరిచర్య, రాళ్లమీద చెక్కబడిన … మహిమతో కూడినదాయెను" (2 కొరింథీ. 3:7); "శిక్షావిధికి కారణమైన పరిచర్యయే మహిమకలిగినదైతే" (2 కొరింథీ. 3:9ఎ).

12. రెండవది నీతి కారణమైనది, ఆత్మ యైనది. "నీతికి కారణమైన పరిచర్య యెంతో అధికమైన మహిమ కలదగును. అత్యధికమైన మహిమ దీనికుండుటవలన ఇంతకు మునుపు మహిమ కలదిగా చేయబడినది యీ విషయములో మహిమ లేనిదాయెను" (2 కొరింథీ. 3:8, 9).

ఈ రెండు నిబంధనలను గూర్చి తలంచిన తరువాత ప్రభువైన యేసు మధ్యవర్తియై యున్న నిబంధనను గూర్చి హెబ్రీ (పత్రిక) యొక్క రచయిత యిలా అన్నాడు: "ఈయనయైతే ఇప్పుడు మరియెక్కువైన వాగ్దానములనుబట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియై ఉన్నాడు గనుక మరి శ్రేష్ఠమైన సేవకత్వము పొందియున్నాడు" (హెబ్రీ. 8:6).

## శ్రేష్ఠమైన నిబంధన

సమాజంచే తీర్పు తీర్చబడి (లేవీయ. 19:15) మరియు శిక్షించబడే కార్యములచే మొదటి నిబంధన పాలన చేసింది (సంఖ్యా. 15:30, 31). దేవునితోను, యితర ప్రజలతోను ఎలా మసలుకోవాలో గ్రహించుటకు సహాయపడేలా దాని ఆజ్ఞలు ఒక దేశపు ప్రజలకు యివ్వబడ్డాయి. దేవునితోను, యితరులతోను మన బాంధవ్యం విషయంలో మనం ఎలా ప్రవర్తిస్తామో దానికి సంబంధించి మన హృదయాన్ని పాలించునది రెండవది. ఈ నిబంధన క్రింద, తీర్పును (మత్తయి 7:1), శిక్షయు దేవుని చేతికి అప్పగించాలి (రోమా 12:19; 2 థెస్స. 1:7, 8), ఆయన మాత్రమే హృదయ స్థితిని ఎరిగినవాడై యున్నాడు (1 సమూ. 16:7).

పాప మానవుని పట్ల అది ఏమి చేయగలదో చేయలేదో అనే విషయంలో మొదటిది బలహీనమైనదైయుంది. ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శక్తి ద్వారా రెండవది, అవసరమైన దంతయు చేయగలదు. "(బలహీనతనుబట్టి) ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దానిని దేవుడు చేసెను. ... పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను" (రోమా 8:2-4).

## శ్రేష్ఠమైన ఉద్దేశం

లోప భూయిష్టమైన నిబంధనను దేవుడు ప్రసాదించెనా? (హెబ్రీ. 8:7 చూడు). ఆయన దానిని ఏ ఉద్దేశంతో చేశాడో, దేవుని దృష్టిలోనుండి, అది పరిపూర్ణంగానే ఉంది. ధర్మశాస్త్రం ద్వారా, పాపమనేది ఏదో (రోమా 7:7 చూడు), పాప భూయిష్టమైనదేదో (రోమా 7:13) చూపించడానికి దేవుడు ఒక ప్రమాణాన్ని యిచ్చాడు. "ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది" (రోమా 3:20బి). ఈ విధంగా, పాపము తన స్వభావానికి ఎలా విరోధమైయుందో దేవుడు బయలుపరచాడు (రోమా 3:23), అది ఆయన చిత్తాన్ని ఎలా వ్యతిరేకిస్తుందో (రోమా 4:15), అది ఎంతగా పాప భరితమయ్యిందో సూచిస్తుంది (రోమా 7:13). పాపాన్ని నిరుత్సాహపరచే ప్రమాణంగా ధర్మశాస్త్ర మివ్వబడింది. "అది అతిక్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను" (గలతీ. 3:19). దాని ద్వారా ప్రజలందరు పాపంలో బంధింపబడ్డారు (గలతీ. 3:22). ఏర్పరచ బడిన దేవునియొక్క రక్షకుని ద్వారా మానవ జాతి విడిపింపబడేవరకు పాప బంధకాలు అలాగే కొనసాగుతాయి.

బాల శిక్షకుని క్రింద మనం అదుపులో ఉంచబడేలా ధర్మశాస్త్రం అమలులో ఉంది (గలతీ. 3:23, 24). ప్రభువైన యేసు అవతరించేవరకు జనులు ఆ బాల శిక్షకుని క్రింద ఉంచబడ్డారు (గలతీ. 3:19). ప్రభువైన యేసు అరుదెంచిన ధర్మశాస్త్రం దాని కర్తవ్యాన్ని ముగించింది. మనం యికమీదట బాల శిక్షకుని క్రింద ఉండం (గలతీ. 3:25).

ఒక విధంగా, ధర్మశాస్త్రం లోపం లేనిది కాదు (హెబ్రీ. 8:7), ఎలాగంటే, పాపిని అది పరిపూర్ణునిగా చేయలేదు (హెబ్రీ. 7:19ఎ). ఏ ఒక్క అతిక్రమం లేకుండ సంపూర్ణమైన విధేయతను ప్రమాణంగానున్న ధర్మశాస్త్రం కోరుతుంది (గలతీ. 3:10; యాకోబు 2:10). పాపపు తప్పులు చేయకుండ మనం జీవించలేమని ఈ ప్రమాణం బయలుపరచింది. ఈ విధంగా, అది బాల శిక్షకునిగా తన కార్యం జరిగించింది (గలతీ. 3:25), మరియు రక్షకుడు అవసరమైన పాపులమని అది మనలను చూపుతోంది.

ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం ఈ విధంగా వివరింపవచ్చు. ఫ్లోరిడాలో ఉన్న ఒకడు ఒక వేసవి కాలంలో కెనడాలో ఉన్న తన స్నేహితుని సందర్శించాడు. ఆ ప్రాంతాన్ని అతడు ఎంతగా యిష్టపడ్డాడంటే, తాను ఫ్లోరిడాలో చేస్తున్నట్టు పనస తోటలను పెంచుకోడానికి కెనడా తరలి వస్తానని అతడు తన స్నేహితునితో అన్నాడు. అతని స్నేహితుడు వానిని ప్రోత్సహించలేదు. ఎందుకంటే అలాటి ప్రయాస అక్కడ విజయవంతం కాకపోవచ్చు. గనుక కెనడాలో అత్యధికమైన ఉష్ణంగా ఉండే దక్షిణపు చివరి భాగంలో తన తోటను నాటునట్లు అతడు తన స్నేహితుని ప్రోత్సహించాడు. తొలి శీతాకాలంలో, మంచు గడ్డలుగా మారడం త్వరలోనే ఆరంభమయ్యింది. పనస తోట ఏ విధమైన కాపు కాయకముందే దిగుడు మంచు పడనారంభించింది. ఈ సంవత్సరం మంచు త్వరగా వచ్చింది వచ్చే సంవత్సరం అది ఆలస్యంగా వస్తుందని అతడు భుజాలు కులికించాడు. మరు సంవత్సరం అతడు ప్రయత్నించాడు, అదేవిధమైన ఫలితాలు వచ్చాయి. పది సంవత్సరాలు ప్రయత్నించిన తరువాత, చివరికి పనస పండ్ల పంటకు కెనడా దేశపు వాతావరణం అనుకూలమయ్యింది కాదనే తీర్మానానికి వచ్చాడు.

దేవుడు విశ్వాసమునుబట్టి నీతిమంతుడైన అబ్రాహామును ఏర్పాటు చేసికొన్నాడు. అతని చుట్టునున్న దుష్ట తరము వారినుండి అతనిని అతని సంతతివారిని వేరు చేశాడు. వారిని ఏలడానికి నీతిగల చట్టాన్ని అతని సంతతికి యిచ్చాడు, ఆయన వారితో ఉంటానని వాగ్దానం చేశాడు. తమ స్వంత క్రియలవలన ఎవరైనా దేవుని నీతిని పొందగలవారుంటే, ఆ జనులు ఇశ్రాయేలీయులై ఉండాలి. ఎందుకంటే, దేవుడు వారిని పాప భరితులగు యితర జనాంగాలనుండి వేరుచేసి, వారి అవసరతలకు కావలసిన వాటిని వారికి దయచేశాడు. అలాటి ఆధిక్యత ఉండి కూడా వారందరు ఆయనకు విరోధంగా పాపం చేశారు.

ధర్మశాస్త్రం క్రింద ఒకడు రక్షణను సంపాదించుకోలేడన్న సంగతిని వారు నేర్చుకొన డానికి చాలినన్ని సంవత్సరాలు ఇశ్రాయేలీయులకు యివ్వడంచేత, ప్రజలందరు పాపులే అన్న విషయాన్ని దేవుడు వారికి చూపాడు. మంచి క్రియలవలన మనలను మనం రక్షించుకోలేము, మనకు రక్షకుడు అవసరం అని ధర్మశాస్త్రం నేర్పించింది. ఈవిధంగా

"క్రీస్తునొద్దకు నడిపించుటకు" ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడయ్యింది (గలతీ. 3:24). ప్రభువైన యేసు లేకుండ, తనంతట తాను రక్షించుకోగలనని ఎవడును తలంచ పనిలేదు. ఇశ్రాయేలీయుల ద్వారా – అతి శ్రేష్ఠమైన వాతావరణాలలో ఉన్నవారు సహితం పాపులేయని, నీతిమంతులుగా తీర్చబడడానికి వారికి క్రీస్తు అవసరమై ఉంటాడని దేవుడు తీర్మానంగా ప్రదర్శించాడు.

## శ్రేష్ఠమైన మార్గం

నీతిని చేరుకొనడానికి ధర్మశాస్త్రమును క్రొత్త నిబంధనయు వేరైన మార్గాలను అనుసరిస్తాయి. వాటిని నిర్ధారించడంలో వ్యత్యాసం ఉంటుంది. మానవ కార్యాలను ఏలే చట్టాలను మొదటి నిబంధన నొక్కి పలికింది. రెండవదైతే, శరీరాన్ని వశపరచుకొనే ఆత్మ స్వభావాన్ని నొక్కి చెప్తుతుంది.

మొదటి నిబంధన కాదనే వాటిమీద ప్రాధాన్యత చూపి, అవుననే వాటిమీద అలా చూపలేదు. రెండవ నిబంధన అవుననే వాటిమీద ప్రాధాన్యత చూపి, చెడ్డదానిని చేయ కూడదని చెప్తుతోంది. కొండమీద ప్రసంగంలో కొన్ని పనులు చేయకూడదని ప్రభువు సెలవిచ్చాడు.[2] క్రైస్తవులు చేయకూడని సంగతులను గూర్చి పౌలు కూడా మాట్లాడాడు.[3] "నీవు చేయకూడదని" క్రొత్త నిబంధనలో చెప్పినవాటిలో యివి కొన్ని మాత్రమే. జనులు ఎలా ప్రవర్తించాలని క్రొత్త నిబంధన ఆజ్ఞాపించిందో వాటిలో వ్యతిరేక రూపంలో చెప్పిన వాటికంటే అనుకూలంగా చెప్పినవే ఎక్కువ. పాత నిబంధనలో అనుకూలమైన వాటికంటె, అంటే అవును అనే వాటికంటే వద్దనేవే ఎక్కువ.

## శ్రేష్ఠమైన వాగ్దానములు

మొదటి దానికంటె రెండవది శ్రేష్ఠమైనది. ఎందుకంటే, దీని వాగ్దానములు మొదటిదాని వాగ్దానముల కంటె శ్రేష్ఠమైనవి (హెబ్రీ. 8:6). విధేయతకు నిత్య రక్షణ వస్తుందని దేవుడు ఇశ్రాయేలీయులకు వాగ్దానం చేయలేదు (హెబ్రీ. 5:9); పరలోకం వస్తుందని చెప్పలేదు (1 పేతురు 1:3, 4). దేవుని పోలికవంటి మార్పు పొందిన, పునరుత్థానం పొందిన దేహాన్ని గూర్చి పాత నిబంధనలో ఎక్కడా ప్రస్తావించబడలేదు (ఫిలిప్పీ. 3:21; 1 యోహాను 3:2). రెండవ నిబంధన క్రింద నమ్మకంగా కొనసాగినవారికి ఆయన ఈ వాగ్దానాలన్నిటిని చేశాడు. ఇశ్రాయేలు దేశంలో ఐశ్వర్యము, దీర్ఘాయువు అనే పాత నిబంధన వాగ్దానములకంటె యివి ఎంతో శ్రేష్ఠమైనవి (ద్వితీయో. 5:33).

ఇశ్రాయేలీయులతో దేవుడు చేసిన నిబంధనలో నిత్యజీవము లేక పరలోకము అనే వాగ్దానం లేదు. అది అలాటి వాగ్దానాలు కలిగియుండనిదైనందున, ఆ నిబంధన ననుసరించి దానిమీద పరలోకంలో నిత్యజీవం అనుభవించడమనేది ఆధారపడదు. పాత నిబంధన అలాటి వాగ్దానాలు చేసియుండినట్లయితే, క్రొత్త నిబంధనలో శ్రేష్ఠమైన వాగ్దానాలు ఉండియుండేవి కావు. నవీనంగా చేయబడి, ఐశ్వర్యాన్ని కలిగించే భూమియే

క్రొత్త నిబంధన క్రింద వాగ్దానం చేయబడి యుండినట్టయితే, మొదటి నిబంధనకంటే యిది శ్రేష్ఠమైన వాగ్దానాలు కలిగియుండెడిది కాదు.

క్రొత్త నిబంధన వ్యత్యాసమైనదియు శ్రేష్ఠమైనదియునై ఉంది. శ్రేష్ఠమైన వాగ్దానాల మీద అది నియమింపబడింది (హెబ్రీ. 8:6). పైగా, చట్టాన్ని యివ్వడంలో శ్రేష్ఠమైనవాడు (హెబ్రీ. 3:3), మధ్యవర్తి (హెబ్రీ. 12:24), నిరీక్షణ (హెబ్రీ. 7:19), యాజకత్వము (హెబ్రీ. 7:21–24); బలి (హెబ్రీ. 9:23), సొత్తు (హెబ్రీ. 10:34; 11:16), స్వాస్థ్యము దీనికున్నాయి (1 పేతురు 1:3, 4).

## ముగింపు

వివిధములైన జనములతో దేవుడు వివిధములైన నిబంధనలు చేశాడు. ప్రభువైన యేసుద్వారా మనకు ప్రసాదింపబడిన నిబంధన కంటె మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలుకు అనుగ్రహించిన నిబంధన తక్కువైనది. క్రైస్తవ యుగంలో, మరి శ్రేష్ఠమైన వాగ్దానాలనుబట్టి నియమింపబడిన మరి ఉత్తమ నిబంధన మనకున్నది.

---

సూచనలు

[1]"క్రొత్త నిబంధన – సంపూర్ణ క్షమాపణ" అనే పాఠాన్ని చూడు. [2]మత్తయి 5:34; 6:1–3, 7, 8, 16; 7:1, 6; 23:3, 8, 9 చూడు. [3]రోమా 12:2, 3, 11, 14, 16, 19; 13:13; 15:1; ఎఫెసీ. 5:7, 18; 6:4, 6; కొలస్సీ. 3:2, 9, 19, 21, 22.

## పాత నిబంధన దానికి భిన్నంగా క్రొత్త నిబంధన

| మొదటి నిబంధన | రెండవ నిబంధన |
|---|---|
| 1. శాపములు (గలతీ. 3:10) | 1. ఆశీర్వాదములు (గలతీ. 3:13, 14) |
| 2. కనికరము లేనిది (హెబ్రీ. 10:28) | 2. కనికరముగల (హెబ్రీ. 8:12) |
| 3. శిక్షావిధి (2 కొరింథీ. 3:9; గలతీ. 2:21) | 3. నీతి (2 కొరింథీ. 5:21); శిక్షావిధియు లేదు (రోమా 8:1) |
| 4. మరణము (2 కొరింథీ. 3:7; రోమా 8:2బి) | 4. జీవము (రోమా 8:2ఎ) |
| 5. మేలు చేయని బలి (హెబ్రీ. 10:4, 11) | 5. మేలు చేయు బలి (మత్తయి 26:28) |
| 6. పాపేచ్ఛలను రేపుతుంది (రోమా 7:5, 8) | 6. పాపేచ్ఛలను జయించే శక్తినిస్తుంది (గలతీ. 5:16) |
| 7. శరీరము ద్వారా బలహీనమైనది (రోమా 8:3); నిష్ప్రయోజనమైనందున (హెబ్రీ. 7:18) | 7. ఆత్మ ద్వారా బలమైనది (ఎఫెసీ. 3:16) |
| 8. ఉగ్రత (రోమా 4:15) | 8. సమాధానపరచడం (కొలస్సీ. 1:22) |
| 9. చంపు అక్షరము (రోమా 7:6; 2 కొరింథీ. 3:6) | 9. జీవింపజేయు ఆత్మ (రోమా 7:6; 2 కొరింథీ. 3:6) |
| 10. లోపముగలది (హెబ్రీ. 8:7) | 10. స్వాతంత్ర్యమిచ్చు సంపూర్ణ నియమం (యాకోబు 1:25) |

ధర్మశాస్త్రము మానవుని పాపాన్ని మాత్రమే వానికి చూపిస్తుందిగాని, పాపంతో అతడు చేసే పెనుగులాటలో వానికి ఏవిధమైన పరిష్కారం యివ్వదు. ఒక నూతనమైన మార్గం కావలసి వస్తుంది. మొదటిది ఏమి చేయలేకపోయిందో, దానికి భిన్నంగా రెండవది ఏమి చేయగలదో ఈ క్రిందివి చూపిస్తాయి: "ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను ... దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను" (రోమా 8:3).

| మొదటి నిబంధన చేయలేకపోయింది | రెండవ నిబంధన చేయగలిగింది |
|---|---|
| 1. నీతిమంతునిగా తీర్చలేదు (రోమా 3:20; గలతీ. 2:16; 3:11, 12) | 1. నీతిమంతునిగా తీర్చుతుంది (రోమా 5:1) |
| 2. వారసులను చేయదు (రోమా 4:14) | 2. వారసులనుగా చేస్తుంది (రోమా 8:17; గలతీ. 4:7) |

| | |
|---|---|
| 3. నీతిమంతులుగా చేయదు (గలతీ 2:21) | 3. నీతిమంతులనుగా చేస్తుంది (రోమా 3:21, 22) |
| 4. దీవించదు (గలతీ. 3:10) | 4. దీవించగలదు (ఎఫెసీ. 1:3) |
| 5. స్వాస్థ్యం యివ్వలేదు (గలతీ. 3:18) | 5. స్వాస్థ్యమియ్యగలదు (గలతీ. 3:29) |
| 6. జీవమును యివ్వలేదు (గలతీ. 3:21) | 6. జీవమునిస్తుంది (1 యోహాను 5:11) |
| 7. రక్షించలేదు (రోమా 10:1)[1] | 7. రక్షిస్తుంది (అపో. 4:12; హెబ్రీ. 7:25) |
| 8. సంపూర్ణునిగా చేయదు (హెబ్రీ. 7:19) | 8. సంపూర్ణ సిద్ధి కలిగిస్తుంది (హెబ్రీ. 10:14) |
| 9. పాపమును క్షమించదు (హెబ్రీ. 10:4) | 9. పాపక్షమాపణ కలుగుతుంది (మత్తయి 26:28) |

మొదటి నిబంధన – దాని చట్టాలు, శాసనాలు, ఆజ్ఞలు వగైరాలతో – ప్రభువైన యేసు మనకు తెచ్చిన దానిని ప్రసాదించ నేరదు: "ఏలయనగా ఆ మొదటి నిబంధన లోపము లేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు" (హెబ్రీ. 8:7).

సూచనలు

[1]క్రైస్తవ యుగంలో ధర్మశాస్త్రం అనుసరించుతూ రక్షింపబడ వెదకేవారు నశించినవారేయనే విషయం పౌలు చెప్పిన మాటల్లో గుప్తం చేయబడింది.